**మొదటి పేజి తరువాయి**

## ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించి చారిత్రాత్మక విజయాన్ని జరుపుకుందాం

ఈరోజు రాత్రి 7 గంటలకు ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించి ఈ చారిత్రాత్మక విజయాన్ని జరుపుకుందామని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ దీపాలతో సెల్ఫీ తీసుకుని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయాలని సూచించారు. మన రాజధాని మన గౌరవం అన్నారు. హ్యాష్‌ట్యాగ్‌తో అందరూ షేర్ చేయాలని ఎక్స్ వేదిక ద్వారా లోకేశ్ కోరారు. అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో పాల్గొన్న ఎంపీలకు లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. రాజ్యసభ గ్యాలరీ నుంచి బయటకొచ్చాక పలు పార్టీల ఎంపీలను లోకేశ్ కలిశారు. రాజ్యసభ క్యాంటీన్‌లో ఎంపీలతో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. ఈ బిల్లు నేడు (గురువారం) రాజ్యసభలో ప్రవేశపెట్టగా, సుమారు రెండు గంటల చర్చ అనంతరం ఆమోదం తెలిపింది. ఆ తర్వాత కేంద్ర కేబినెట్ పోస్ట్ ఫ్యాక్టో ర్యాటిఫికేషన్ చేసి అనంతరం రాష్ట్రపతి ఆమోదానికి పంపనుంది. రాష్ట్రపతి ఆమోదం అనంతరం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనుంది.

## పార్లమెంట్‌లో ఆమోదం పొందిన అమరావతి బిల్లు

17 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. అయితే రాజ్యసభలో సైతం ఈ బిల్లును వైసీపీ వ్యతిరేకించింది.

### వైసీపీని వెంటాడుతున్న 11వ నెంబర్..

రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. అలాగే బుధవారం లోక్‌సభలో ఈ బిల్లుపై చర్చ జరిగింది. ఈ చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. ఇక ఇటీవల ఏపీ అసెంబ్లీలో 11 గంటల 11 నిమిషాలకు ఈ బిల్లును ప్రభుత్వం పెట్టిన సంగతి తెలిసిందే.

### కూటమి ఎంపీలకు లోకేశ్ అభినందనలు..

అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందడంతో కూటమిలోని పార్టీల ఎంపీలకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పలు పార్టీల నాయకులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను స్వయంగా కలిసి మంత్రి నారా లోకేశ్‌తోపాటు కూటమి ఎంపీలు ధన్యవాదాలు తెలిపారు.

### మోకాళ్లపై నిలబడి ధన్యవాదాలు తెలిపిన అమరావతి రైతులు

రాజధాని అమరావతి బిల్లు ఉభయసభల్లో ఆమోదం పొందడంతో రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేశారు. మోకాళ్ళపై నిలబడి పార్లమెంటులో ఈ బిల్లుకు మద్దతిచ్చిన పార్టీలకు వారు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు రాజధాని ప్రాంత రైతులు పాలాభిషేకం చేశారు. దాంతో ఆ ప్రాంతంలోని ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది.

### వెంటవెంటనే బిల్లులు ఆమోదం..

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తీర్మానం చేసిన రాజధాని అమరావతి బిల్లును ఇటీవల కేంద్రానికి పంపారు. ఈ బిల్లు బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందడంతో.. రాజ్యసభకు పంపారు. ఈ బిల్లుపై గురువారం రాజ్యసభలో చర్చ జరిగింది. అనంతరం ఈ బిల్లు ఆమోదం పొందింది. ఉభయ సభలు ఆమోదం పొందడంతో.. ఈ బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం కోసం రాష్ట్రపతి భవన్‌కు పంపనున్నారు.

## జూబ్లీహిల్స్‌లో వృద్ధ దంపతుల ఇంట్లో వజ్రాల ఉంగరాలు మాయం..

అనుమానిస్తున్న కేర్‌టేకర్‌పై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. చోరీకి గురైన వజ్రపు ఉంగరాల విలువ ఎంత అనేది ఇంకా తెలియరాలేదు.

## చేనేత కార్మికులకు ఆర్డర్లు రద్దు చేయడంపై కల్వకుంట్ల కవిత ఆగ్రహం..

రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు కవిత. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు కల్వకుంట్ల కవిత.

## తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం.. ఐఏఎస్ అధికారుల బదిలీలు

ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వం, అందుకు అనుగుణంగా సీనియర్ అధికారులకు బాధ్యతలను కేటాయించింది. ఈ మేరకు ప్రభుత్వం గురువారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. సీనియర్ ఐఏఎస్ అధికారిణి వాణి ప్రసాద్‌కు ఈ బదిలీల్లో అత్యంత కీలకమైన పోస్టింగ్ లభించింది. సీనియర్ ఐఏఎస్ అధికారిణి వాణి ప్రసాద్‌ను యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ప్రభుత్వం నియమించింది. జయేష్ రంజన్‌ను ప్రస్తుతం నిర్వహిస్తున్న బాధ్యతల నుంచి రిలీవ్ చేసింది. ఇకపై పట్టణాభివృద్ధి శాఖ బాధ్యతల్లో పూర్తిస్థాయిలో కొనసాగుతారు. పట్టణాభివృద్ధి శాఖతో పాటు క్రీడల శాఖ, ఎఫ్ఏసీ బాధ్యతలను కూడా జయేష్ రంజన్ యధావిధిగా నిర్వహిస్తారు. ఈ ఆదేశాలు తక్షణమే అమలులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేస్తూ అధికారిక జీవో జారీ చేసింది.

## కాళేశ్వరంపై రాజ్యసభలో కిషన్‌రెడ్డి, సురేశ్‌రెడ్డిల వాగ్వాదం

అయితే, సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ పనికిరాకుండా పోవడానికి బీఆర్ఎస్ కారణమని, ఇదే విషయాన్ని నిపుణుల కమిటీ కూడా చెప్పిందన్నారు. "కాళేశ్వరాన్ని కేసీఆర్ కుటుంబం ఓ ఏటీఎంలా వాడుకుంది. ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. రూ.లక్షకోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారు. కేసీఆర్‌ను జైల్లో పెడతానన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఏం చేశారు. ఆనాడు 7 మండలాల విలీనానికి కేసీఆర్ ఒప్పుకున్నారు. విలీనం తర్వాత కూడా సోనియాగాంధీ ఇంటికి ఆయన వెళ్లారు" అని కిషన్‌రెడ్డి అన్నారు.

### తెలంగాణకు కూడా హామీలు అమలు చేయాలి: సురేశ్‌రెడ్డి

కేసీఆర్ చేసిన పోరాటం వల్లే తెలంగాణ సాకారమైందని సురేశ్‌రెడ్డి అన్నారు. " ప్రాంతాలుగా వేరవుదాం.. అన్నదమ్ముల్లా కలిసుందామని కేసీఆర్ అన్నారు. తెలంగాణ అనుమతి లేకుండానే కొన్ని మండలాలను ఏపీలో కలిపారు. ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసేటప్పుడు చర్చ జరగలేదు. తల్లిని చంపి బిడ్డను బతికించారని మోదీ అనేక సార్లు అన్నారు. ఏపీ విభజన బిల్లును పునర్నిర్మాణ బిల్లుగా చేయొద్దు. 12 ఏళ్లుగా తెలంగాణకు కేంద్రం ఎలాంటి సహాయం చేయట్లేదు. కేంద్రం సహకరించకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందుతోంది. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు కూడా హామీలు అమలు చేయాలి.

## అమరావతి రైతులదే విజయం రాజ్యసభలో రేణుకా చౌదరి



గత 12 ఏళ్లుగా ఏపీ రాజధానిపై కొనసాగుతున్న అస్పష్టత వల్లే రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులు వెనక్కి వెళ్లిపోయాయని రేణుకా చౌదరి ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధానే లేకుండా చేశారని ఆమె విమర్శించారు. కేవలం బిల్లు పెట్టడమే కాదు, నిర్ణీత సమయంలో రాజధానిని పూర్తి చేసి చూపించాలని డిమాండ్ చేశారు. విభజన హామీల విషయంలో కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాలతో ఆటలు ఆడుతోందని ఆమె మండిపడ్డారు. దుగరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్‌ను ముగిసిన అధ్యాయాలుగా మార్చేశారని విమర్శించారు. తెలంగాణకు హామీ ఇచ్చిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఎన్‌టీపీసీలను కూడా కేంద్రం ఇవ్వలేదని తెలిపారు. ఇన్నేళ్లయినా హామీలు ఎందుకు నెరవేర్చలేదో కేంద్రం సమాధానం చెప్పాలని, రెండు రాష్ట్రాలకు పరిహారం ఇవ్వాలని కోరారు. రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు గడిచినా, లక్షా 47 వేల కోట్ల విలువైన ఆస్తుల పంపకాలు ఇంకా పూర్తి కాలేదని ఆమె గుర్తుచేశారు. భౌగోళికంగా ఏపీలో ఉన్న ఐదు గ్రామాల ప్రజలు తెలంగాణలో ఉండాలని కోరుకుంటున్నా, వారిని ఏపీలో కలపడంతో ఇప్పటికీ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పరిస్థితులు ఎలా ఉన్నా, రెండు తెలుగు రాష్ట్రాలు కలిసే ముందుకు సాగాల్సిన అవసరం ఉందని రేణుకా చౌదరి తన ప్రసంగాన్ని ముగించారు.

## చరిత్రలో మరో కీలక ఘట్టం - అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం

**మొదటి పేజి తరువాయి**

తెలుగు ప్రజలంతా గర్వంగా భావిస్తున్నారు. ప్రజా రాజధాని అమరావతి చరిత్రలో గుర్తుంటుంది. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకోవడం మా నాయకుడు నేర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని గురించి ప్రజలకు స్పష్టత ఇస్తున్నాం. రాజధాని కోసం ఉద్యమించిన రైతులు, మహిళలకు సరైన న్యాయం దక్కింది. విభజన సమయంలో ఒక రాష్ట్రానికి రాజధాని ఉంది, మరో రాష్ట్రానికి లేదు' అని వెల్లడించారు.

### ఏపీ రాష్ట్ర చరిత్రలో మరో కీలక ఘట్టం - అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం

హామీలు అమలు చేయనందుకు పరిహారం ఇవ్వాలి : అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి పాల్గొన్నారు. "బిల్లు ప్రవేశపెట్టడం రైతుల విజయం. రాజధాని ఉద్యమ సమయంలో రైతులను, మహిళలను తీవ్రంగా హింసించారు. రాజధానిపై 12 ఏళ్లుగా అస్పష్టతగా ఉంది. అస్పష్టత వల్ల పెట్టుబడులు వెనక్కి వెళ్లాయి. గత సీఎం(వైఎస్ జగన్) మూడు రాజధానుల పేరుతో రాజధాని లేకుండా చేశారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. దుగరాజపట్నం పోర్టు ఇస్తామని హామీ నెరవేర్చలేదు. విభజన హామీలన్నీ అమలు చేయాల్సిందే. ఇప్పటివరకు హామీలు ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలి. హామీలు అమలు చేయనందుకు పరిహారం ఇవ్వాలి. 12 ఏళ్ల తర్వాత ఆస్తుల పంపకం పూర్తికాలేదు" అని రేణుకా చౌదరి తెలిపారు. తెలుగుజాతికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా : అనంతరం బీజేపీ రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్ మాట్లాడుతూ, "రాజధాని కోసం 29 వేలమంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారు. భవ్య రాజధాని సాకారం కోసం ఏపీ ప్రజలు కలలు కన్నారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ సంకల్పం తీసుకున్నారు. వికసిత్ భారత్ సాకారం కోసం వికసిత్ ఆంధ్ర నిర్మాణం ఆవశ్యకం. వికసిత్ ఆంధ్రప్రదేశ్ కోసం వికసిత్ రాజధాని అవసరం ఉంది. రాజధాని కోసం సుదీర్ఘంగా పోరాడిన మహిళలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. అమరావతికి చట్టబద్ధత బిల్లుకు మద్దతిస్తున్నాం : అనంతరం బీజేపీ రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ, " అమరావతికి చట్టబద్ధత బిల్లుకు మద్దతిస్తున్నాం. అమరావతిని రాజధాని చేయడం ప్రజలందరికీ ఆమోదయోగ్యం. అమరావతికి పూర్తిగా మద్దతు ఇస్తున్నా. అమరావతి ఏపీకి మధ్యలో ఉంటుంది. పాలనాపరంగా సౌలభ్యంగా ఉంటుంది. అమరావతి అభివృద్ధికి చంద్రబాబు తీవ్రంగా కృషిచేస్తున్నారు. పవిత్ర భూమిలో రాజధాని తప్పనిసరిగా వర్ధిల్లుతుంది. అందరికీ ఆమోదయోగ్యమైన రాజధానిని అందరూ సమర్థించాలి' అని అన్నారు. రాజ్యసభ నుంచి వైఎస్సార్సీపీ వాకౌట్ : అనంతరం వైఎస్సార్సీపీ రాజ్యసభ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ," రాజధాని రైతులకు ప్లాట్లు ఎప్పుడు ఇస్తుందనే దానిపై బిల్లులో స్పష్టత లేదు. రైతులకు ప్లాట్లు ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పాలి. ఏపీకి ప్రత్యేక హోదా విషయంపై బిల్లులో ప్రస్తావన లేదు. ప్రత్యేక హోదాపై ప్రస్తుత అధికార పార్టీ ఎప్పుడో మరచిపోయింది. ప్రత్యేక హోదాపై వైఎస్సార్సీపీ మాత్రం నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుంది. అమరావతి రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. వేలకువేల ఎకరాలు తీసుకున్నారు, ఏమాత్రం అభివృద్ధి చేయలేదు. ఇప్పటివరకు ఒక్క ప్లాటు కూడా అమరావతి రైతులకు ఇవ్వలేదు. ఈ భూములు చాలదన్నట్లు కొత్తగా మళ్లీ భూముల సేకరణ మొదలుపెట్టారు. అమరావతి రైతుల వేదన చంద్రబాబుకు పట్టట్లేదు. రెండేళ్లలోనే సుమారు రూ.3 లక్షల కోట్లు అప్పు చేశారు." అని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. అనంతరం అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చ సమయంలోనే వైఎస్సార్సీపీ వాకౌట్ చేసింది. అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో 11 పార్టీల ఎంపీలు మాట్లాడారు. చర్చలో 17 మంది సభ్యులు పాల్గొన్నారు. వైఎస్సార్సీపీ మినహా అమరావతికి 10 పార్టీలు మద్దతు తెలిపాయి. ఎలాంటి సవరణలు లేకుండా ఉభయ సభల్లో అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందింది. ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రాజధానిగా అమరావతి ఏర్పాటైన నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు నేతృత్వంలో అమరావతి అంతర్జాతీయ నగరంగా ఎదుగుతుందని ఆకాంక్షించారు. బిల్లుపై అన్ని పార్టీల సభ్యుల ప్రసంగాలపై జవాబిచ్చిన కేంద్రమంత్రి నిత్యానందరాయ్ ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి రూపంలో కొత్త రాజధాని వచ్చిందని అభినందనలు తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరడంతో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించేలా అమరావతి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. బిల్లుకు సభ్యులందరి మద్దతు ఉంది కనుక పాస్ చేయాలని రాజ్యసభ ఛైర్మన్‌ను కోరారు. అనంతరం సభ్యులందరి సమ్మతితో అమరావతికి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఛైర్మన్ సి.పి.రాధాక్రిష్ణన్ ఆమోదముద్ర వేశారు. సభ్యుల జై అమరావతి, జై భారత్ నినాదాలు సభలో మార్మోగాయి. వేంకటేశ్వరుడి ఆశీస్సులతో అమరావతి, ఆంధ్రప్రదేశ్ ప్రజలు వర్ధిల్లాలని ఉపరాష్ట్రపతి రాధాక్రిష్ణన్ ప్రార్థించారు. అమరావతికి చట్టబద్ధత బిల్లుపై చర్చను మంత్రి నారా లోకేశ్ , లోక్‌సభ ఎంపీలు, ముఖ్య నేతలతో కలిసి గ్యాలరీలో కూర్చొని ఆసక్తిగా వీక్షించారు. చర్చ ముగిసి బిల్లు ఆమోదం పొందగానే అంతా లేచి కరతాళధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు.

## ఉద్యోగులకు రూ.7,358 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదలకు గ్రీన్ సిగ్నల్

**మొదటి పేజి తరువాయి**

అడిగారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు కసరత్తు చేశామని, నిధుల లభ్యతను బట్టి చెల్లింపులను జరుపుతున్నామని అధికారులు వివరించారు. ఉద్యోగులకు రిలీఫ్ ఇచ్చేలా మొత్తంగా రూ.7,358 కోట్ల మేర పెండింగ్ బిల్లుల విడుదలకు చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీంట్లో భాగంగా ఇప్పటికే ప్రావిడెంట్ ఫండ్ బకాయిల కింద రూ.1,848 కోట్లను నేరుగా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేశామని, అలాగే గ్రూప్ లైఫ్ ఇన్సూరెన్స్ కింద 4,793 మందికి సంబంధించిన రూ.76 కోట్ల చెల్లింపులు కూడా పూర్తి చేశామని వెల్లడించారు. వీటితో పాటు గ్రాట్యుటీ బకాయిల కింద రూ.3,411 కోట్లు, పెండింగులో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ కింద రూ.1,800 కోట్లు, పోలీస్ శాఖకు సంబంధించి అదనపు సరెండర్ లీవుల నిమిత్తం రూ.223 కోట్ల బిల్లుల విడుదల ప్రక్రియ కొనసాగుతోందని మరో రెండు రోజుల్లో చెల్లింపులు పూర్తి చేస్తామని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. తల్లికి వందనం తర్వాత ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో చెల్లింపులు జరుపుతోంది ఉద్యోగులకు




మాత్రమేనని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. నిధుల లభ్యతను బట్టి ఉద్యోగుల పెండింగ్ బిల్లుల సహా అన్ని రకాల పెండింగ్ బిల్లులకు చెల్లింపులు జరపాలని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల విషయంలో జరిగిన పరిణామాలు ప్రస్తావనకు వచ్చాయి. నాడు ఉద్యోగుల సొంత సొమ్మును కూడా నాటి ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించడంతో వారు తీవ్ర ఇబ్బందులుపడ్డారని, తమ నిధుల కోసం ప్రశ్నించిన నేతలపై కేసులు పెట్టి వేధించారనే అంశం చర్చకు వచ్చింది. ఇదే సమీక్షా సమావేశంలో వివిధ పనులు చేసిన కాంట్రాక్టర్లకు, మెటిరియల్ సరఫరా చేసిన వారికి జరపాల్సిన చెల్లింపులపైనా ముఖ్యమంత్రి ఆరా తీశారు. వివిధ శాఖలకు మెటీరియల్ సరఫరా చేసిన చిన్న చిన్న కాంట్రాక్టర్లకు రూ.614 కోట్ల బకాయిల చెల్లింపులు జరిపామని అధికారులు తెలిపారు. పనులు చేసిన, మెటిరీయల్ సరఫరా చేసిన వాళ్లకు బిల్లులు చెల్లింపులు జరిపే ప్రక్రియలో చిన్న కాంట్రాక్టర్లకు పెద్ద పీట వేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## అసెంబ్లీ ఎన్నికలు రద్దు చేసి బంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించేందుకు కుట్ర

**మొదటి పేజి తరువాయి**

అమిత్ షా ఆదేశాల మేరకు ఈసీ పనిచేస్తోంది : మమతా బెనర్జీ

"ప్రస్తుతం రాష్ట్రంలో పాలన నా నియంత్రణలో లేదు. శాంతిభద్రతలను ఎన్నికల సంఘం నియంత్రిస్తుంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు ఈసీ పనిచేస్తోంది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హోం కార్యదర్శి, డీజీ, ఎస్పీలు, డీఎంలు, ఏడీఎంలు, బీడీఓలు సహా అనేక ఇతర రాష్ట్ర అధికారులను మార్చేశారు. ఎన్నికలను రద్దు చేసి బంగాల్‌ను బలవంతంగా కైవసం చేసుకోవాలని బీజేపీ ప్రణాళిక రచిస్తోంది. కమలం పార్టీ అనేక విధాలుగా రాష్ట్ర ప్రజలను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తోంది. ఎన్నికలను రద్దు చేయడమే వారి (బీజేపీ నాయకులనుద్దేశించి) ప్రణాళిక. ఒకవేళ అదే జరిగితే ఓటు వేసే హక్కును ప్రజలు కోల్పోతారు. బీజేపీ బంగాల్‌ను బలవంతంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తుంది. హోం మంత్రి అమిత్ షా, బంగాల్ గవర్నర్ సాయంతో ఈసీ నా అధికారాలను లాగేసుకుంది. రాష్ట్రంలో ఒక సూపర్ రాష్ట్రపతి పాలనను విధించింది. " అని మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు.

### 'విలేకరి ద్వారా ఆ విషయం తెలుసుకున్నా'

అలాగే, మాల్దా జిల్లాలో ఎస్ఐఆర్ విధుల్లో ఉన్న న్యాయాధికారులను నిర్బంధించిన ఘటనపై మమతా బెనర్జీ స్పందించారు. మాల్దా ఘటన గురించి తనకు ముందుగా ఎటువంటి సమాచారం లేదన్నారు. ఒక విలేకరి ద్వారానే న్యాయాధికారులను నిర్బంధించిన విషయం తనకు తెలిసిందని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి కనీసం ఒక్కసారి కూడా తనను సంప్రదించలేదని వెల్లడించారు. "మాల్దాలో బుధవారం జరిగిన ఘటన వెనుక ఎవరున్నారో నాకు తెలియదు. ఆ ఘటన గురించి ప్రస్తుత ప్రధాన కార్యదర్శి కనీసం ఒక్కసారి కూడా నాకు ఫోన్ చేయలేదు. న్యాయాధికారులను గ్రామస్థులు ముట్టడించారని ఒక విలేకరి ద్వారా నాకు తెలిసింది. మాల్దా, ముర్షిదాబాద్, ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాల్లోని ప్రజల్లో అసంతృప్తి ఉంది. ప్రజలు బీజేపీ పన్నిన కుట్రకు బలైపోయారు. న్యాయాధికారులను రక్షించడంలో ఈసీ విఫలమైంది. జ్యూడీషియల్ అధికారులను నిర్బంధించడాన్ని ఖండిస్తున్నాను. ప్రజలకు నిరసన తెలిపే హక్కు ఉంది. కానీ న్యాయమూర్తులను గానీ, న్యాయాధికారులను గానీ ఎవరూ తాకకూడదు. "

మమతా బెనర్జీ, బంగాల్ ముఖ్యమంత్రి

### రాష్ట్రవ్యాప్తంగా ఓట్ల తొలగింపు : మమత

బీజేపీ రెచ్చగొట్టే చర్యలకు స్పందించవద్దని టీఎంసీ కార్యకర్తలను మమతా బెనర్జీ కోరారు. కండబలంతో గెలుస్తామని కమలం పార్టీ నేతలు అనుకుంటున్నారని ఆరోపించారు. బంగాల్‌పై బీజేపీ ఎంత దాడి చేసినా మళ్లీ బంగాలే (టీఎంసీని ఉద్దేశించి) గెలుస్తుందన్నారు. మతం పేరిట ప్రజలను విభజించడానికి ప్రయత్నిస్తున్న వారిని ప్రజాస్వామ్యబద్ధంగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఓట్ల తొలగింపు కొన్ని ప్రాంతాలకే పరిమితం కాలేదని, తన సిట్టింగ్ నియోజకవర్గమైన భవానీపూర్‌తో సహా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోందని



పేర్కొన్నారు.

### 'ఇలాంటి ఈసీని నేనేప్పుడూ చూడలేదు'

"నా అధికారాలన్నీ లాగేసుకున్నారు. ఇలాంటి ఎన్నికల సంఘాన్ని నేను ఎప్పుడూ చూడలేదు. మాల్దాలో జరిగిన ఘటనను యావత్ బంగాల్‌ను అప్రతిష్టపాలు చేయడానికి వాడుకున్నారు. సీబీఐ, ఎన్ఐఏలను రంగంలోకి దించారు. నోటీసులు జారీ చేశారు. కానీ ఈ పరిస్థితిని ఎవరు సృష్టించారు? ప్రజల్లో ఇంత ఆగ్రహం ఎందుకు పెరిగింది?. ఈ ఘటనలో పాల్గొన్నవారు తృణమూల్ కాంగ్రెస్ సభ్యులు కాదు. ఈ ఘటన వెనుక పెద్ద రాజకీయ కుట్ర ఉంది. నేను హింసను సమర్థించను. శాంతిని కోరుకుంటాను. ఈ గొడవను సృష్టించిన వారు మా పార్టీకి చెందినవారు కాదు. దీని వెనుక ఏ రాజకీయ పార్టీ ఉందో నాకు తెలుసు." అని మమత వ్యాఖ్యానించారు.

## దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన సీఎం హిమంత బిశ్వశర్మ

**మొదటి పేజి తరువాయి**

గాయకుడు జుబిన్ గార్గ్ కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దాదాపు 32వేల ఎకరాలకుపైగా భూములను అసోం సర్కార్ మూడు కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. "ఇక్కడ మినీ నరేంద్ర మోదీ అసోం సీఎం ఉన్నారు. దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రి. ఆయన (సీఎం) రిమోట్ కంట్రోల్ ప్రధాని మోదీ, అమిత్ షా చేతిలో ఉంది. డొనాల్డ్ ట్రంప్, ప్రధాని మోదీని కంట్రోల్ చేస్తారు. ప్రధాని మీ సీఎం(హిమంత)ను కంట్రోల్ చేస్తారు. ప్రధాని మోదీ, అమిత్ షా, హిమంత కలిసి ఇక్కడ ఏటీఎం ఏర్పాటు చేశారు. వారికి అవసరమైనంత భూమి లాక్కుంటారు. ఆ భూములు ఉచితంగా ఇవ్వటం లేదు. ఇది అవినీతి. మీ (ప్రజల) నుంచి భూములు తీసుకొని కార్పోరేట్లకు ఇస్తున్నారు. వారిచ్చే భారీ మొత్తాలను రాజకీయాల్లో ఉపయోగిస్తారు."

రాహుల్ గాంధీ, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు

ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీపైనా విరుచుకుపడ్డారు రాహుల్ గాంధీ. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధాని నరేంద్ర మోదీని నియంత్రిస్తున్నారని అన్నారు. భారత వ్యవసాయం, ఇంధనం, డేటా హక్కులను అమెరికాకు అప్పగించారంటూ మండిపడ్డారు. ఈ వాణిజ్య ఒప్పందం భారత రైతులు, చిరు వ్యాపారులు, పరిశ్రమలకు నష్టం కలిగిస్తుండగా, అమెరికా రైతులు, పరిశ్రమలకు లాభం చేకూర్చేలా ఉందన్నారు.

"అసోం ఎన్నికల ప్రచారానికి వచ్చి రాహుల్ గాంధీ అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందం గురించి ఎందుకు మాట్లాడుతున్నారని మీరు అడగవచ్చు? మీపై ఒత్తిడి ఎక్కడి నుంచి వస్తుందో మీరు అర్థం చేసుకోవాలి. నరేంద్ర మోదీ ఒప్పందంపై సంతకం చేసి 4-5 విషయాలను అమెరికాకు అప్పగించారు. భారతదేశ వ్యవసాయ వ్యవస్థలోకి ప్రధాని మోదీ అమెరికాను ఆహ్వానించారు. ఇంతకుముందు ఏ ప్రధాని కూడా ఇలా చేయలేదు. సోయాబీన్స్, పప్పుధాన్యాలు, పండ్లు, పత్తి వంటి పంటలను నరేంద్ర మోదీ అమెరికన్ రైతులకు అందుబాటులోకి తెచ్చారు."

**రాహుల్ గాంధీ, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు**

"అమెరికాకు వేలాది ఎకరాల పొలాలు, అనేక యాంత్రీకరణలు ఉన్నాయి. భారతీయ రైతులు తక్కువ పొలాలు, యంత్రాలు ఉన్నాయి. నరేంద్ర మోదీ భారతదేశ ఇంధన భద్రతను, మనం కొనుగోలు చేసే చమురును ట్రంప్‌కు అప్పగించారు. ఈ రోజు భారత్ ఇతర దేశాల నుంచి చమురు కొనుగోలు చేయాలనుకుంటే డొనాల్డ్ ట్రంప్, అమెరికా అనుమతి తీసుకోవాలి. భారత డేటాను డొనాల్డ్ ట్రంప్‌నకు అప్పగించారు. ఆ డేటాతో వారు ఏమైనా చేసుకోవచ్చు. ప్రతి సంవత్సరం అమెరికన్ కంపెనీల నుంచి భారత్ రూ. 9 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని నరేంద్ర మోదీ డొనాల్డ్ ట్రంప్‌తో చెప్పారు. ఫలితంగా చిన్న వ్యాపారాలు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు నాశనం అవుతాయి. నరేంద్ర మోదీ అమెరికాకు చాలా ఇచ్చారు. కానీ అమెరికా భారతదేశానికి ఏమీ ఇవ్వలేదు. ఈ ఒప్పందం ఎందుకు జరిగింది? డొనాల్డ్ ట్రంప్ నరేంద్ర మోదీని నియంత్రిస్తున్నందుకే ఇది జరిగింది." అని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇదిలా ఉండగా అసోంలోని 126 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఏప్రిల్ 9న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. మే 4న ఓట్ల లెక్కింపు జరగనుంది.

## ఆ పాపంలో కిషన్ రెడ్డికి కూడా పాత్ర: హరీష్ రావు సంచలన ట్వీట్

కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీమంత్రి హరీష్ రావు సీరియస్ కామెంట్స్ చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'ఇవాళ రాజ్యసభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పచ్చి అబద్దాలతో, చరిత్ర వక్రీకరణలతో తన లోపలి వికృతత్వాన్ని బయట పెట్టుకున్నాడు. తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయక వెన్నుచూపి పారిపోయిన కిషన్ రెడ్డి నేడు పార్లమెంట్ సాక్షిగా మరోసారి ద్రోహానికి పాల్పడ్డాడు. ఏడు మండలాలను ఏపీకి అప్పగించాలనేది విభజన చట్టంలో ఉందని కిషన్ రెడ్డి పేర్కొనడం చారిత్రక అవాస్తవమే కాదు.. తెలంగాణకు చేస్తున్న తీరని ద్రోహం. విభజన చట్టానికి సవరణ తెచ్చి ఆర్డినెన్స్ ద్వారా ఏడు మండలాలను ఏపీకి కట్టబెట్టింది ముమ్మాటికి బీజేపీ ప్రభుత్వమే.

పాపంలో కిషన్ రెడ్డికి కూడా పాత్ర..

ఈ పాపంలో కిషన్ రెడ్డికి కూడా పాత్ర ఉంది. ఆనాడు ముఖ్యమంత్రిగా కేసీఆర్.. తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చి మీరు చేసిన ద్రోహాన్ని ఎండగట్టిన విషయాన్ని మర్చిపోయి నేడు ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంట అన్నట్లు చరిత్రను వక్రీకరిస్తున్నారు. మీరు పార్లమెంట్ సాక్షిగా చరిత్ర వక్రీకరణకు పాల్పడి ఈరోజు తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించారు. ఇది మీ కుట్రకు నిదర్శనం. కాళేశ్వరంపై రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే నేడు కిషన్ రెడ్డి పార్లమెంట్‌లో చేయడం కాంగ్రెస్, బీజేపీ చీకటి పొత్తుకు సాక్ష్యం. ప్రపంచంలోనే అతి పెద్ద బహుళ దశల ఎత్తిపోతల ప్రాజెక్టుగా కాళేశ్వరం నిర్మించడం అబద్ధమా?. 148 మీటర్ల దిగువ ప్రాంతం నుంచి 618 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోయడం అబద్ధమా?. ఈరోజు, ఈ నిమిషానికి మండుటెండల్లో సైతం కాళేశ్వరం ప్రాజెక్ట్ కాల్వల ద్వారా జలాలు రైతుల పొలాలకు చేరుతుండటం అబద్ధమా? ఏది అబద్ధం కిషన్ రెడ్డి?. పంట పొలాల్లో పారుతున్న కాళేశ్వరం జలాలను చూపించేందుకు నేను సిద్ధం వచ్చేందుకు మీకు దమ్ముందా?. మీరు కేబినెట్ మంత్రిగా ఉండి.. ఏ ప్రభుత్వం అయినా ప్రజా ధనంతోనే నిర్మాణాలు చేస్తుందన్న ఇంగితం మరిచి కేసీఆర్ జేబులోంచి డబ్బు ఖర్చు పెట్టారా అని అడగడం మీ అవివేకానికి, అతి తెలివికి నిదర్శనం. మీ బీజేపీ ప్రభుత్వం నిర్మిస్తున్న జాతీయ రహదార్లు, ప్రాజెక్టులకు మీ సొంత పైసలు ఖర్చు పెడుతున్నారా?. ఆ పైసలు దుబాయ్‌లో ముద్రిస్తున్నారా? లేక మీ జేబుల్లో నుండి ఖర్చు చేస్తున్నారా?. కాళేశ్వరం వల్ల ఉపయోగం లేదని గొంతు చించుకున్న కిషన్ రెడ్డి.. గతంలో మీ ప్రభుత్వ పెద్దలే నితిన్ గడ్కరీ నుంచి సిడబ్లుసీ ఛైర్మన్ మసూద్ వరకు కాళేశ్వరంపై కురిపించిన ప్రశంసలు అబద్ధం అంటారా? అవివేకం అంటారా?. నిన్నగాక మొన్న పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా' (చాప్టర్ 8) రిపోర్ట్ ప్రకారం.. "2014లో తెలంగాణలో 1.31 కోట్ల ఎకరాలుగా ఉన్న సాగు విస్తీర్ణం, 2023 నాటికి ఏకంగా 2.2 కోట్ల ఎకరాలకు పెరిగింది. దీనికి ప్రధాన కారణం కేసీఆర్ నిర్మించిన 'కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ' పథకాలే" అని కుండబద్దలు కొట్టింది.

## అధికారిని ఇసుక ట్రిప్పర్ తో ఢీ కొట్టి పారిపోయిన షేక్ హైదర్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు





బోధన్ ఏప్రిల్ 2 వార్త నిర్భయం :బోధన్ మండలంలోని సాలూరా గ్రామానికి చెందిన షేక్ హైదర్ అనే వ్యక్తి అక్రమంగా ఇసుకను తరలిస్తూ, అడ్డుకోబోయిన ప్రభుత్వ అధికారిపై దాడికి పాల్పడి పోలీసులకు చిక్కాడు. గత నెల మార్చి 30న రాత్రి వేళ ట్రాలీ ఆటోలో ఇసుకను తరలిస్తుండగా, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు నిందితుడిని ఆపే ప్రయత్నం చేశారు. అయితే, నిందితుడు ఆటోను ఆపకుండా అధికారిని ఢీకొట్టి అక్కడి నుండి పరారయ్యాడు. దీనిపై ఆర్.ఐ. ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, ఏప్రిల్ 1న నిందితుడు షేక్ హైదర్ ని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి ట్రాలీ ఆటోను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని రిమాండ్‌కు తరలిస్తూ, అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని బోధన్ ఎస్.హెచ్.వో వెంకటనారాయణ హెచ్చరించారు.

## పేరుకు ప్రజాపాలన,-ప్రగతి ప్రణాళిక 99 ఏక్కడా

**-- హమ్మద్గూడా, ఆర్జి కాలనీ రోడ్డు లక్ష్మీ నాగర్ ప్రజలు..**

**-- కీసర సర్కిల్ లో అటకెక్కేకినా శానిటేషన్ పనులు..**

**--దరఖాస్తు చేయడానికి వచ్చిన వ్యక్తి కి సర్కిల్ ఆఫీస్ ఖాళీ కుర్చీలా దర్శనం..**




హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 2 (వార్త నిర్భయం) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం కీసర సర్కిల్ లో హమ్మద్గూడ(బండ్లగుడ) లోని రాజీవ్ గృహ కల్ప రోడ్డు వైపున లక్ష్మీ నాగర్ లో రోడ్లు పూర్తీగా గుంతలమయంగా, అతుకులు గతుకులు గా మారాయి. గుంతలో నీరు నిలిచి దోమలకు అవసలుగా మారాయి. ఇంతా పెద్దా కీసర సర్కిల్ లో ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమం రోజు నిర్వహిస్తునా ఈ బండ్లగుడ లక్ష్మీ నాగర్ కాలనీ వైపు చూసే నాథుడే లేక అవస్తలు పడుతున్నారు. దిక్కూ తోయనీ పరిస్థితి లో సర్కిల్ లో శానిటేషన్ విషయం పై దరఖాస్తు చేయడానికి కాలనీ వాసులు వచ్చారు. కానీ అక్కడ ఆఫీసు ఖాళీ, కుర్చీలు ఖాళీ గా కనబడ్డాయి. కనీసం ఇన్వాల్డ్ లో ఇక కంప్లైంట్ తీసుకొనే వారు లేకపోవడం గమనహర్వం.. ఇకా నైనా లక్ష్మీ నాగర్ లో శానిటేషన్ పనులు పూర్తి చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.

**ఎకరా పొలంలో గౌడ సామూహిక భవన నిర్మాణం.**

**ఎమ్మెల్యే మేఘారెడ్డి.**



బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, గెరిల్లా యుద్ధ విధానంలో గోల్కొండ కోటపై జెండా ఎగరవేసిన పాపన్న బహుజనుల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారుసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వాయి పాపన్న నాడు మొఘల్, జమీందారుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి, పేదలు, బహుజనుల రక్షకుడిగా నిలిచారని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన సూచించారు వనపర్తి జిల్లా కేంద్రంలో గౌడ సోదరుల సౌకర్యార్థం ఒక ఎకరా స్థలంలో సామూహిక నిర్మాణ భవనం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా అడిషనల్ కలెక్టర్ కిమ్యా నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలో హామీలపై నిలదీసిన ప్రజలు

**రసభసగా శ్రీరంగాపురం లో గ్రామసభ**

**శ్రీరంగాపురం మండల కేంద్రంలో అర్ధరహితంగా గ్రామసభ**

**ప్రజల సమస్యలకు సమాధానాలు చెప్పలేక మధ్యలో వెళ్లిపోయిన అధికారులు**



వనపర్తి బ్యూరో ఏప్రిల్ 2 (వార్త నిర్భయం)

99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఈరోజు శ్రీరంగాపురం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఇందులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ లపై... ప్రజలు మరియు ప్రతిపక్ష నాయకులు నిలదీయడంపై స్పెషల్ ఆఫీసర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చివరి వరకు గ్రామసభ నడపకుండా మధ్యలోనే నిలిపివేసి సమాధానం చెప్పకుండా వెళ్ళిపోవడం జరిగింది. కాంగ్రెస్ చేస్తున్న మోసాలపై నిలదీయడంతో అధికారులు సమాధానం చెప్పలేక,, లిప్రజలు మరియు ప్రతిపక్ష నాయకులు అడిగిన ప్రశ్నలపై ఎవరి దగ్గర సరైన సమాధానం లేకపోవడంతో ,, అధికారులు తోక ముడుచుకొని వెళ్లిపోవడంజరిగింది. రైతు వేదికలో జరిగిన గ్రామసభ అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ప్రజలు నిస్పృహకు గురయ్యారు.సమాధానం చెప్పాల్సిన అధికారులే మధ్యలో వెళ్లిపోవడంతో ప్రజలు ఎవరిని అడగాలో అర్థం కాక కాంగ్రెస్ మోసాలను గమనించి వెళ్ళిపోయారు.గ్రామ సభ కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల కేంద్రంలోని ప్రజలు అత్యధికంగా హాజరైనారు.

# రేవంత్ రెడ్డికి మతి భ్రమించింది

**విజయన్ పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదు.**

**మతి భ్రమించి మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి.**

**జాన్ వెస్లీ**

**సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి.**




వనపర్తి బ్యూరో ఏప్రిల్ 2 (వార్త నిర్భయం) వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పై సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ.వనపర్తి కేరళ పర్యటన సందర్భంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు.గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు ఓటు వేయడం మోడీకి ఓటు వేయడంతో సమానమని,అది మోడీ సోదరుల విజయమవుతుందని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వారు ఖండించారు. తెలంగాణ పర్యటనకు వచ్చినప్పుడు ఒకప్పుడు ప్రధాని మోదీని పెద్దన్నగా ప్రశంసించిన ముఖ్యమంత్రి, ఇప్పుడు విజయన్, మోదీలను సోదరులని మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ దేశంలో మొదటి స్థానంలో ఉందని,కేరళలో యూడీఎఫ్ గెలవాలని చెప్పడాన్ని ఆయన విమర్శించారు. కేరళలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం విద్యా రంగానికి 24 శాతం నిధులు కేటాయిస్తుండగా, తెలంగాణ 8 శాతం కూడా కేటాయించడం లేదని ఆయన ఎత్తి చూపారు.కేరళలో ప్రజలకు ఉచిత ఆరోగ్య సంరక్షణ అందిస్తుండగా, తెలంగాణలో వైద్యం వ్యాపారమయం అయిపోయిందని పేదల ప్రాణాలు పోయిన పట్టించుకోరని విమర్శించారు.వాగ్దానం చేసిన విధంగా ఉద్యోగాలు భర్తీ చేయలేదు.మహిళలకు రూ.2500 ఇవ్వలేదు.వ్యవసాయ కూలీలకు రూ.12,000, కౌలు రైతులకు రూ.15,000 ఇవ్వలేదు.పేదల కోసం ఇంకా ఇళ్లు కట్టలేదు.ఇవన్నీ అమలు చేయనప్పుడు తెలంగాణ దేశంలోనే ఎలా ప్రథమ స్థానంలో నిలవగలదు ప్రశ్నించారు.సంపూర్ణ పేదరికం లేని రాష్ట్రంగా కేరళను తీర్చిదిద్దడం ఎల్‌డిఎఫ్ ప్రభుత్వంతో మాత్రమే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రంలో గానీ, బీజేపీ పాలిత రాష్ట్రంలో గానీ అసలు పేదవాళ్లే లేరని వాళ్లు ఎందుకు ప్రకటించలేదు. ప్రతిఒక్కరూ అక్షరాస్యులు కావడానికి,ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఎవరూ కాదనలేరని అన్నారు. కేరళ ప్రజలు వివేకవంతులని, ప్రతిఒక్కరూ ఆలోచించి యూడీఎఫ్ కూటమికి తగిన గుణపాఠం నేర్పిస్తారని అన్నారు. మత సామరస్యాన్ని పరిరక్షించడంలో, సామాజిక న్యాయాన్ని కాపాడటంలో, సంక్షేమం,విద్య,ఆరోగ్య సంరక్షణ వంటి వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం దేశంలోనే అగ్రగామిగా ఉందని పేర్కొంటూ,రాష్ట్ర ప్రజలు ఎల్‌డిఎఫ్‌కు మరోసారి మద్దతు ఇస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి. జబ్బార్,డి. బాల్ రెడ్డి,ఎ.లక్ష్మి,మండ్ల రాజు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు బాల్య నాయక్, మండ్ల కృష్ణయ్య,ఆర్. ఎన్ రమేష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే రేషన్ ద్వారా పేదలకు సన్నబియ్యం ఇస్తున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



చిన్న చింతకుంట ఏప్రిల్ 2 ( వార్త నిర్భయం); చిన్న చింతకుంట మండలం ఉంద్యాల గ్రామంలో గురువారం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త వివిధ శాఖల అధికారులతో కలిసి పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అధికారులు కాక ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ మాట్లాడుతూదేశంలోనే రేషన్ ద్వారా పేదలకు సన్నబియ్యం ఇస్తున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు.పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించాం అన్నారు.ప్రతి పేద కుటుంబానికి భద్రత ఇవ్వాలని లక్ష్యంతో జూన్ 2వ తేదీన ఇందిరమ్మ కుటుంబ బీమా జీవిత పథకాన్ని ప్రారంభిస్తున్నాం అన్నారు.రాష్ట్రంలోని 1 కోటి 15 లక్షల కుటుంబాలకు భరోసానిస్తూ, ప్రతి కుటుంబానికి రూ 5 లక్షల జీవిత బీమా కలిపిస్తూ విప్లవాత్మక పథకానికి శ్రీకారం చుట్టాం అన్నారు.గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తి కట్టుకుంటూ ఒక్కొక్కటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం అన్నారు. ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఆర్థిక స్వాలంబన కల్పిస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించి, ఇప్పటివరకు మహిళలకు 10,000 వేల కోట్ల రూపాయలు ఆదా చేసాం అన్నారు.10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పెంచాం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నం అన్నారు.21 వేల కోట్లతో రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేశాం, రుణమాఫీతో పాటు వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నం అన్నారు.పేద విద్యార్థులు పస్తులు ఉండొద్దన్న లక్ష్యంతో, విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా జూన్ రెండవ తేదీ నుండి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభిస్తున్నాం అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించాం అన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంద్యాల గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించలేదు, ఉంద్యాల గ్రామంలో మొదటి విడత 33 ఇండ్లు ఇచ్చాము, ఈ ఏప్రిల్ లో రెండో విడత ఇండ్లు ఇస్తాం అని హామీ ఇచ్చారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారు. ఉంద్యాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థలో ఉన్న దుస్థితిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి 33 లక్షల మంజూరు చేయించి నూతన పాఠశాల భవన నిర్మాణ పనులు ప్రారంభించాం, అన్ని సబ్జెక్టులకు టీచర్లను అలట్ చేయించాం, వచ్చే విద్యా సంవత్సరం లో నూతన పాఠశాల భవనాన్ని ఘనంగా ప్రారంభించుకుందాం అన్నారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామ సభలకు శ్రీకారం చుట్టింది, పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం, గ్రామ సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారాలు కనుగొనడం, ప్రభుత్వ పథకాల అమలును సమీక్షించడం ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యం అన్నారు. ఇచ్చిన హామీలే కాకుండా మేనిఫెస్టోలో ఇవ్వని ఎన్నో పథకాలు అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండండి, ఆశీర్వదించండి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోట్ల ఆంజనేయులు వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో స్వామిని దర్శించుకున్న :

**ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి.**





చిన్న చింతకుంట ఏప్రిల్ 2 ( వార్త నిర్భయం); చిన్న చింతకుంట మండలం బండర్ పల్లి గ్రామంలో కొలువైన శ్రీ అలివేలు మంగమ్మ, పద్మావతి సమేత శ్రీ. వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో గురువారం, స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీర్థ ప్రసాదములు అందజేసి ఆలయ సాంప్రదాయంగా అర్చకులు ఆలయ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ఇంటింటా సీపీఐ

వరంగల్: ప్రతినిధి ఎప్రిల్ 02 (వార్త నిర్భయం)



సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మరియు ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డా. సయ్యద్ వలి ఉల్లాహ్ ఖాద్రి వరంగల్ నగరంలోని ఎల్బీ నగర్‌లో నిర్వహించిన "ఇంటింటా సీపీఐ" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ఇంటింటా సీపీఐ కార్యక్రమం ప్రధానంగా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం మరియు వాటి పరిష్కారానికి కృషి చేయడం లక్ష్యంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలతో నేరుగా కలసి వారి దైనందిన సమస్యలను అర్థం చేసుకుని, వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు.సీపీఐ నాయకులు మరియు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను సేకరిస్తారని తెలిపారు. ముఖ్యంగా పేదల ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, నిరుద్యోగం, ప్రాథమిక వసతులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో జరుగుతున్న ఆలస్యంపై ఆయన విమర్శలు వ్యక్తం చేశారు.పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ప్రజలతో అనుబంధాన్ని మరింత బలపరచాలని ఆయన పిలుపునిచ్చారు. సేకరించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు తీసుకెళ్లి పరిష్కారం సాధించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మస్కా సుధీర్, నాయకులు జగదీష్, అజాజ్, రమత్ మతీన్, మహిళా నాయకురాలు విక్టోరియా తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విమానం మైలేజీ ఎంత ఇస్తుందో తెలుసా..? ఒక్కసారి ట్యాంక్ ఫుల్ చేస్తే..

మనం బైక్‌కో, కార్‌కో పెట్రోల్ పోయించాలంటే లీటర్ల లెక్క చూస్తాం.. కానీ ఆకాశంలో వేగంగా దూసుకుపోయే విమానాల కథ వేరు.. ఒక పెద్ద విమానం ట్యాంక్ ఫుల్ చేయాలంటే వేల లీటర్లు కాదు, ఏకంగా లక్షల లీటర్ల ఇంధనం కావాలి. అసలు విమానాల్లో వాడే ఇంధనం ఏంటి? ఎంత మైలేజ్ ఇస్తుంది అనేది తెలుసుకుందాం..సాధారణంగా ఒక కారు ట్యాంక్ సామర్థ్యం 30 నుండి 50 లీటర్లు ఉంటుంది. కానీ ఆకాశంలో వేగంగా దూసుకుపోయే విమానాల ఇంధన ట్యాంకుల గురించి ఎప్పుడైనా ఆలోచించారా? ఒక పెద్ద విమానం ఒకేసారి వందలాది కార్లకు సరిపడా ఇంధనాన్ని తన ట్యాంక్‌లో నింపుకోగలదు. విమానం పరిమాణం, అది ప్రయాణించే దూరాన్ని బట్టి ఇంధన సామర్థ్యం మారుతుంటుంది. బోయింగ్ 737, ఎయిర్‌బస్ ఎ320 విమానాల్లో సుమారు 23,000 నుండి 27,000 లీటర్ల ఇంధనం పడుతుంది. బోయింగ్ 777 సామర్థ్యం ఏకంగా 1,80,000 లీటర్ల వరకు ఉంటుంది. ప్రపంచంలోనే అతిపెద్ద విమానమైన ఎయిర్‌బస్ ఎ380లో ట్యాంక్ నింపడానికి 3,20,000 లీటర్ల ఇంధనం అవసరం.విమానాల్లో వాడేది పెట్రోలా? డీజిలా?చాలామంది విమానాలు పెట్రోల్ లేదా డీజిల్‌తో నడుస్తాయని అనుకుంటారు. కానీ అది నిజం కాదు. పెద్ద జెట్ విమానాలు జెట్-ఏ, లేదా జెట్-ఏ-1 రకానికి చెందిన ఇంధనాన్ని ఉపయోగిస్తాయి. ఇది అత్యంత శుద్ధి చేయబడిన స్వచ్ఛమైన కిరోసిన్. విమానాలు చాలా ఎత్తులో ప్రయాణిస్తున్నప్పుడు ఉష్ణోగ్రతలు -40డిగ్రీల కంటే తక్కువకు పడిపోతాయి. అటువంటి స్థితిలో ఇంధనం గడ్డకట్టకుండా ఉండటానికి ప్రత్యేక రసాయనాలను ఇందులో కలుపుతారు. చిన్న పిస్టన్ ఇంజిన్ విమానాలు మాత్రం ఏవ్‌గాస్ అనే పెట్రోల్ లాంటి ఇంధనాన్ని వాడుతాయి.

# ప్రజలవద్దనే పరిపాలన సాగిస్తున్న ప్రభుత్వం..

### ఆర్థిక సంక్షోభంలో కూడా ఆగని సంక్షేమ పథకాలు..





వరంగల్ ప్రతినిధి ఎప్రిల్ 02 (వార్త నిర్భయం) ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డ్ సభలు జరుగుతున్న నేపథ్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి 29వ డివిజన్ వార్డ్ సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయ్ హాజరయ్యారు.కార్యక్రమం రాష్ట్ర గీతంతో ప్రారంభమైంది. అనంతరం వార్డ్ పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే ప్రత్యక్షంగా లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. జిడబ్ల్యూఎంసీ పరిధిలో 99 రోజుల ప్రణాళిక ద్వారా చోటు చేసుకుంటున్న అభివృద్ధి, మార్పులను వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన సమయంలో రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ, గత పాలకుల అప్పులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఎలాంటి రాజకీయ భేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేస్తోందని చెప్పారు.పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా వైఎస్ గారి కాలం నుంచి నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి వరకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి పథకం క్షేత్ర స్థాయిలో అమలు అయ్యేలా పర్యవేక్షణ జరుగుతోందని వివరించారు.మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా దేశంలోనే ప్రత్యేకంగా సన్నబియ్యం పంపిణీ చేపట్టి, పాఠశాలల నుంచి కళాశాలల వరకు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని చెప్పారు.99 రోజుల ప్రణాళిక ద్వారా నగరంలో మౌలిక వసతులు, సేవల పరంగా గణనీయమైన మార్పులు వచ్చాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం స్థానికంగా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి పనుల పురోగతిపై అధికారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బుద్ద జగన్,డివిజన్ అధ్యక్షులు పూర్ణ,నాయకులు విజయ్,శ్వేత,రోషన్ మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేవల్లి నూతన తహసిల్దార్ కార్యాలయం ప్రారంభం.

**నూతన భవనాల ద్వారా మెరుగైన సేవలు .**

**మౌలిక సదుపాయాలు, రహదారి, తాగునీటి సమస్య పరిష్కారం.**





రేవల్లి ఏప్రిల్ 02 (వార్త నిర్భయం) ;

వనపర్తి: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రేవల్లి మండల కేంద్రంలో నూతన తహసిల్దార్ కార్యాలయ భవనం గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చేతుల మీదుగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి, కార్యాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి భవనాన్ని అధికారికంగా ప్రారంభించారు.వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతు ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో రేవల్లి, ఏదుల, శ్రీరంగాపూర్ మండల కేంద్రాల్లో తహసీల్దార్ కార్యాలయాలను అద్దె భవనాల నుంచి సొంత భవనాలకు మార్చడం సంతోషకరమని తెలిపారు. ఒక్కో భవనానికి రూ.32 లక్షలను కలెక్టర్ తన సొంత నిధుల నుంచి కేటాయించి వేగంగా పూర్తి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.రేవల్లి నుండి ఏదుల వరకు రహదారి సౌకర్యాన్ని అభివృద్ధి చేసినట్లు, రేవల్లి మండలంలోని తాగునీటి సమస్య పరిష్కారానికి మిషన్ భగీరథ ద్వారా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నూతన పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయ భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపి, మంజూరు అయిన వెంటనే పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక మరియు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు. కార్యకర్తలు ఎమ్మార్వో. వీఆర్ఏలు. పాల్గొన్నారు.

## ఏదుల మండల కేంద్రంలో వనపర్తి శాసనసభ్యులు ఇంద్రమ్మ ఇల్లు గృహప్రవేశాలు

### తూడి మేఘారెడ్డి విస్తృత స్థాయి పర్యటన





ఏదుల మండలం02 (వార్త నిర్భయం )

ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాలుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందరోజుల ప్రణాళిక లో భాగంగా ఏదుల మండల కేంద్రంలో గ్రామసభలో పాల్గొనడం .ఏదుల మండల కేంద్రంలోని కొత్తగా ఏర్పాటు అయిన తహసిల్దార్ ఆఫీస్ ప్రారం భోత్సవం.ఈ సంవత్సరం కొత్తగా వేసిన సిసి రోడ్లను ప్రారంభించడం. ఈరోజు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసినటువంటి మొగలి ప్రియాంక ఘ/శీ రాజు మరియు కొమ్ము ఈశ్వరమ్మ ఘ/శీ మల్లయ్య.దంపతులకు.వనపర్తి శాసనసభ్యులు మెఘా రెడ్డి బట్టలను పెట్టడం. జరిగింది. ఇరువురు దంపతులు, వారి కుటుంబ సభ్యులందరూ కూడా గౌరవ ఎమ్మెల్యే మెఘా రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ఇచ్చిన సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలియజేశారు.2025- 26 సంవత్సరానికి సంబంధించిన ఎంజిఎన్ఆర్ఆర్జిసి లో భాగంగా 15 లక్షలు విలువ గల సిసి రోడ్లను ఏదుల మండల కేంద్రంలో వేయడం జరిగింది ఆ రోడ్లను. ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి. ప్రారంభించడం.జరిగింది. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందరోజుల ప్రణాళికలో భాగంగా ఈరోజు ఏదుల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ దగ్గర గ్రామసభ నిర్వహించడం జరిగింది ఆ గ్రామసభకు గౌరవ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి మరియు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మరియు వనపర్తి ఆర్డిఓ.ఏదుల మండల ఎమ్మార్వో గారు ఎంపీడీవో.మిగతా ప్రభుత్వ యంత్రాంగం పాల్గొనడం.జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏదుల మండల కాంగ్రెస్ నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి మరియు ఏదుల సర్పంచు పరశురాం యాదవ్ మరియు మిగతా కాంగ్రెస్ నాయకుల.అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే ఎస్డిఎఫ్ నిధుల నుంచి ఏదుల మండల కేంద్రానికి బస్టాండ్ మరియు ప్రైమరీ హై స్కూల్ కు మూడు తరగతి గదులకు నిధులు మంజూరు చేయడం జరిగింది. అలాగే ఏదుల మండల కేంద్రానికి పదివేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ ఉండే గోదాములు కూడా శాంక్షన్లి చేయడం జరిగింది. గౌరవ కలెక్టర్ గారు మాట్లాడుతూ మరియు ఎమ్మెల్యే. మాట్లాడుతూ రైతులకు మొక్కజొన్న మార్కెట్ సెంటర్ ను ఏదుల మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తామనిలిచెప్పేసి మాట ఇవ్వడం జరిగింది.ఏదుల మండలం కోసం ఎన్నో రోజులుగా ఎంతోమంది పోరాటాలు చేయడం జరిగింది . దానికి.ఎమ్మెల్యే. కృషి వల్ల సాధ్యం కావడం జరిగింది,అదే విధంగా ఈరోజు నూతన తహసిల్దార్ ఆఫీస్ ను ఏదుల మండల కేంద్రంలో ప్రారంభించడం జరిగిందిఈ కార్యక్రమంలో. వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి గారు,వనపర్తి జిల్లా కలెక్టర్ మరియు ఆర్డీవో జిల్లా యంత్రాంగం మరియు ఏదుల మండల ఎమ్మార్వో మరియు ఎంపీడీవో మండల యంత్రాంగం, ఏదుల గ్రామ సర్పంచ్ కె పరుశురామ్ యాదవ్ ఏదుల మండల కాంగ్రెస్ నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి , ఎన్ ఎస్ యు ఐ గోపాల్పేట మండల అధ్యక్షులు జానకిరామ్ యాదవ్. ఏదుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే రమేష్ యాదవ్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు మిగతా మండల నాయకులు గ్రామ ప్రజలు, యువకులు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేందుకే గ్రామసభలు

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ గొప్ప కార్యక్రమం





ఏదుల మండలం ఏప్రిల్02 (వార్త నిర్భయం)

ఒకే రోజు జిల్లాలోని 268 గ్రామపంచాయతీలలో.గ్రామసభలు నిర్వహించడంప్రశంసనీయం వనపర్తి శాసనసభ్యులు

తూడి మేఘారెడ్డి.ఏదుల మండల కేంద్రంలో నూతన తహసిల్దార్ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్.పేదలు బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రధాన అజెండాగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల మన్ననలు చూరగొంటుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ లో భాగంగా ఏదుల మండలం ఏదుల గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు తెలంగాణ గీతాలాపన చేసి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల.కార్యాచరణ పై రాష్ట్ర.ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అందించిన సందేశాన్ని చదివి గ్రామ ప్రజలకు వినిపించారు.

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుతీరిన తర్వాత రెండున్నర ఏళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చదివి వినిపించారు.గ్రామంలో అమలు చేసిన వివిధ ప్రభుత్వ పథకాలు వాటిని పొందిన లబ్ధిదారుల వివరాలను అధికారులు చదివి వినిపించారు.గ్రామంలో రైతు రుణమాఫీ పొందిన లబ్ధిదారులు, జరిగిన రుణమాఫీ మొత్తం, రైతు భరోసా, వరి ధాన్యం సేకరణ చెల్లించిన నగదు, మొత్తం రేషన్ కార్డులు, కొత్తగా మంజూరు చేసిన రేషన్ కార్డులు, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు లబ్ధిదారులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులు, ఇంకా మంజూరు చేయాల్సి ఉన్న వివరాలు, స్వయం సహాయక సంఘాలకు మంజూరు చేసిన వడ్డీ లేని రుణాలు, చేయూత పెన్షన్ల లబ్ధిదారులు, ఉచిత చీరల పంపిణీ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కల్పించిన పనిదినాలు, మంజూరు అయిన వేతనం, చేపట్టిన పనులు, అంచనా విలువ తదితర అంశాలను లబ్ధిదారుల పేర్లతో సహా చదివి వినిపించారు.

గ్రామంలో ఉన్న ప్రజల సమస్యలు, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల బాధ్యతల పై గ్రామ సభలో చర్చించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ గొప్ప కార్యక్రమమని, ఒకే రోజు జిల్లాలోని.268.గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు.

గ్రామంలో ప్రజలకు జరిగిన మంచిని తెలియజేయడమే కాకుండా, ఇంకా గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందాల్సిన సంక్షేమ కార్యక్రమాల విషయాలని గ్రామసభ ముందు ఉంచడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు.

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళా శక్తి, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పెన్షన్, ఉచిత చీరల.పంపిణీ వంటి. కార్యక్రమాలతో.ప్రజల మన్ననలను.అందుకుంటుందన్నారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందన్నారు.దాంతో పాటుగా రైతులకు రూ. 21 వేల కోట్లతో రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించింది అన్నారు.ఇవే కాకుండా యంగిండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం అందించిందన్నారు.

ఏదుల గ్రామంలో 303 మంది రైతులకు గాను మొత్తం రూ. 2.77 కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు.

గ్రామంలో మొత్తం 1351 రేషన్ కార్డులు ఉండగా కొత్తగా 192 రేషన్ కార్డులను జారీ చేసినట్లు తెలియజేశారు.పేద ప్రజలు కరెంటు బిల్లు భారాన్ని మోయకుండా ఇబ్బందులను తొలగిస్తూ గృహ జ్యోతి పథకంతో 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్. అందించడం.జరుగుతుందని తెలియజేశారు.

గ్రామంలో 489 మంది లబ్ధిదారులు గృహజ్యోతి ఫలాలను పొందుతున్నట్లు తెలిపారు. త్వరలోనే కొత్తగా పెన్షన్లను కూడా ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు.త్వరలోనే ఏదుల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం, గురుకుల పాఠశాల, పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాలకు కూడా అడుగులు ముందుకు పడేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఏదుల మండల కేంద్రంలో గ్రామస్తుల కోరిక మేరకు ఎమ్మెల్యే నిధుల నుంచి నూతన బస్టాండును నిర్మించేందుకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా కలెక్టర్ ద్వారా పాఠశాల భవన నిర్మాణం కోసం కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం కూడా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని తెలిపారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఈ రెండున్నర ఏళ్లలో ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు అందించింది, ఏ విధమైన అభివృద్ధి చేసింది అనే విషయాలను ప్రజలకు వివరించడమే కాకుండా, ఇంకా ప్రజలకు కావాల్సిన అవసరాలను తెలుసుకునేందుకే.ఈగ్రామసభలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జిల్లా వ్యాప్తంగా రూ. 480 కోట్లతో రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. అదేవిధంగా 1.75 లక్షల మంది రైతులకు రూ. 250 కోట్లతో రైతు భరోసా అందించడం జరిగిందన్నారు. త్వరలోనే ప్రభుత్వం విద్యార్థుల ఆకలి తీర్చేందుకు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా అమల్లోకి తీసుకురానన్నట్లు తెలిపారు.తల్లిదండ్రుల సంరక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎదుల గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు.

**అదేవిధంగా ఏదుల మండలంలో రైతుల విజ్ఞప్తి మేరకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.**

ఏదుల గ్రామం విషయానికి వస్తే గ్రామంలో 36 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు.మొత్తం 450 మంది రైతుల నుంచి 2025-26 ఖరీఫ్ పంట కొనుగోలు చేసి రూ.6.19 లక్షలు రైతుల ఖాతాలో వేయడం జరిగిందన్నారు.670 మంది మహిళలకు ఏకరూప చీరలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. 82 మహిళా స్వయం సహాయక సంఘాలకు 11.13 లక్షలు రూపాయల వడ్డీలేని రుణాలు చేయడం జరిగిందన్నారు.ఇంకా సంక్షేమ పథకాల లబ్ధి కావాల్సిన వారు గ్రామసభ హెల్ప్ డెస్క్ లో అర్జీ ఇవ్వాలని సూచించారు.

నూతన తహసిల్దార్ కార్యాలయ భవనం ప్రారంభం

ఎదుల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన తహసిల్దార్ కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే మెఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ప్రారంభించారు.

**శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి నూతన భవనంలో పూజ చేశారు.**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గేదెల కొత్త మండలం కోసం ప్రభుత్వ భవనాల ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు.అయినప్పటికీ మండల తహసిల్దార్ కార్యాలయం తొందరగా ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ రూ. 32 లక్షలు తన సొంత నిధులతో భవనాన్ని నిర్మించడం అభినందనీయమని కొనియాడారు.ఇక మండల ప్రజలందరికీ కొత్త తహసీల్దార్ భవనం ద్వారా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్లు ముబీనా, మల్లికార్జున్, గ్రామ సర్పంచ్ పరశురామ్, ఇతర అధికారులు ఏదుల మండల కాంగ్రెస్ నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి ఏదుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ యాదవ్. గోపా ల్పేట్ మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు జానకిరామ్ యాదవ్. గ్రామ పం చా యతీ.వార్డు.మెంబర్లు,ఉపసర్పంచి,మాజీప్రజా.ప్రతినిధులు,ప్రజలుమరియుతదితరులు పాల్గొన్నారు.